శని వారం
13-01-2024
సంపుటి - 09,
సంచిక - 430
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra P

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

జాతీయ తెలుగు వార్త పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ



చావునోట్లో తలపెట్టి రాష్ట్రం తెచ్చారు● సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి

**మెదక్, జనవరి 12 (సమ సమాజం):** తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ మొక్కవోని పోరాటం వల్లే వచ్చిందని, చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కేసీఆర్ లేకుండా తెలంగాణ లేదని.. కేసీఆర్‌ను తెలంగాణను ఎవరూ వేరు చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే మన నీళ్లు మనకు వచ్చాయని, మన గ్రామలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజాతీర్పును అంగీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి వేసిన ప్రతి ఓటు కోసం కృతజ్ఞతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మండలాలను, జిల్లాలను

4వ పేజీలో...

## కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరాటం

### భువనగిరి సమీక్షలో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీల పుస్తకంను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాగా చదవి, అవి అమలు చేసేంత వరకు వదలొద్దు అని కార్యకర్తలకు కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఒక్క నెలలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్ లో జరిగిన భువనగిరి పార్లమెంట్

4వ పేజీలో...

## కెటిఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావడం లేదు

### ఓటమిని అంగకీరించలేని స్థితిలో బిఆర్ఎస్
### మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్,జనవరి 12 (సమ సమాజం):** బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని, ఓటమిని అంగీకరించే పరిస్థితిలో మాజీ మంత్రి కేటీఆర్ లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం తప్ప పనులు చేయలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. అహంకారం వీడి అసలు విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రజలను

3వ పేజీలో...

## స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ




పదేళ్ల నిరంకుశం నుంచి బటపడ్డ మన తెలంగాణ

సిఎం రేవంత్ పనితీరు...పద్దతి బాగుంది


నెలరోజుల పాలనపై కోదండరామ్ విశ్లేషణ

3వ పేజీలో...

## అత్యంతం పొడవైన

# సముద్ర సేతు

## అటల్ బ్రిడ్జికి ప్రధాని మోడీ ప్రారంభం





**ముంబై, జనవరి 12 (సమ సమాజం):** దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జ్‌ని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్ఠంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ వంతెనకు అటల్ బ్రిడ్జి అని పేరు పెట్టింది. ప్రత్యేకత ఏంటంటే...ఈ వంతెనపై ఓపెన్ టోలింగ్ సిస్టమ్ ఉంటుంది. అంటే...వాహనం ఆగకుండానే ఆ టోల్ గేట్‌ని దాటుకుంటూ వెళ్లిపోవచ్చు. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జ్‌లు డెబిట్ అయిపోతాయి. టోల్ ధర రూ.250గా నిర్ణయించారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌కి, జవహర్‌లాల్ ఎయిర్‌పోర్ట్‌ని లింక్ చేయనుంది ఈ వంతెన. అయితే..బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్‌లకు మాత్రం ఈ బ్రిడ్జ్‌పై అనుమతి లేదు. ముంబై: దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారీ వాజ్‌పేయి సెవ్రి- న్వశేవ అటల్ సేతు' ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోదీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది.ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నవీ ముంబై అంతర్జాతీయ

3వ పేజీలో...

## పల్లెకు పయనమైన ప్రజలు

కికకిరిసిన విజయవాడ జాతీయ రహదారి♦టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాలు



**హైదరాబాద్/విజయవాడ, జనవరి 12 (సమ సమాజం):** సంక్రాంతి పండుగకు ప్లలెలు సిద్ధమవుతున్నాయి. పట్టణాల్లో ఉంటున్న వారు తమ సొంతూరికి ఉత్సాహంగా పయనమవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పలు కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిలిచిపోతుంది. నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. పంతంగి వద్ద టోల్ ఎ÷-లాజా దాటేందుకు దాదాపు 10 నుంచి 15 నిమిషాలకు పైనే పడుతోంది. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు జీఎమ్మార్ 30 మంది అదనపు సిబ్బందిని నియమించింది. వారు మండల పరిధిలోని దండు మైలారం, దండు మల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి క్రాసింగ్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. అలాగే, కొర్లపహాడ్, మాడ్గులపల్లి వద్ద వాహనాల రద్దీ నెలకొనగా.. అదనపు

3వ పేజీలో...

## ఢిల్లీ చేరుకున్న సిఎం రేవంత్

**న్యూఢిల్లీ, జనవరి 12 (సమ సమాజం):** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకున్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి శుక్రవారం నాడు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి నేరుగా ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీని ఆమె నివాసంలో కలవనున్నట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ, ఏఐసీసీ అగ్ర నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక విషయాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే లోక్‌సభ ఎన్నికల వ్యూహాలపై చర్చించే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి సోనియాగాంధీని పోటీ చేయాలని అడగనున్నట్లు తెలుస్తోంది. కాగా.. రేపు( శనివారం ) పలువురు కేంద్రమంత్రులను సీఎం రేవంత్ కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎల్లుండి ఉదయం మణిపూర్‌కి వెళ్లనున్నారు. ఈనెల 14వ తేదీన ఏఐసీసీ అగ్ర నేత రాహుల్‌గాంధీ చేపట్టే భారత్ న్యాయ యాత్రలో పాల్గొనడానికి



మణిపూర్ వెళ్లనున్నారు. న్యాయ యాత్రలో పాల్గొన్న అనంతరం అదే రోజు ఢిల్లీకి చేరుకొని దావోస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి బయలుదేరి వెళ్లనున్నట్లు సమాచారం.

# అయోధ్యను రాజకీయం చేయడం తగదు !

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణం చెబుతుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు రముడిగురించి ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమ డింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌంద ర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసా యాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజసంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు. అంతటి మహత్తు కలిగిన అయోధ్య కాలక్రమంలో దాడులకు గురయ్యింది. అయోధ్య అంటే రాముడు..అయోషధ్య అంటే రామయాణం.. ఇది భారతీయ ఇతిహాసగాథ. భారీతీయులు అందరికీ విడదీయరాని అనుబంధం కలిగిన విషయం. అయోధ్య అంటే భారతీయం.. అయోధ్య, కాశీ, మధుర అన్నవి భారత జాతి ఔన్నత్యానికి, అనుబంధానికి, ఆధ్యాత్మికతకు సంకేతాలు. వీటిని ఎవరు ఎందుకు వివాదం చేశారు. చరిత్ర చదివితే తెలుస్తుంది. ఈ దేశంపై ముష్కరుల దాడిలో పవిత్రమైన ఈ ప్రదేశాలు దాడికి గురయ్యాయి. మన జాతికి మాయని మచ్చగా మిగిలాయి. ఇందులో అయోధ్య ఒక్కటే కోర్టు సంకెళ్లు తెంచుకుని సర్వాంగసుందరమైన ఆలయంగా..అవతరించబోతున్నది. దీనిని రాజకీయం చేయడం కోసం కొందరు తెగించడం క్షమించరాని విషయం. అయోధ్యలో ఆలయం పూర్తి కావస్తున్న

తరుణంలో 22న ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. భారతీయులు అంతా ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్న వేళ కొందరు తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. అయోధ్య ఆలయ ప్రతిష్టాపనకు రావాలని కాంగ్రెస్ పెద్దలకు ఆహ్వానం పంపితే..రాజకీయ ప్రకటనలు చేసి తప్పించుకోవడం దారుణం. ఇదేదో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా అభివర్ణించడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతజాతికి సంబంధించిన కార్యక్రమం. ఇందులో బిజెపి ముందువరసలో ఉండవచ్చుగాక..కానీ ఇది ప్రజలకు సంబంధించిన విషయం. విషయంలో వందల ఏళ్లుగా అన్యాయం జరుగుతున్నా.. నోరుమెదప కుండా.. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరిమితం అయిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు హిందూ మతాన్ని అవమానించేదిగా ఉంది. రాముడిని అవమానించేదిగా ఉంది. కాంగ్రెస్ నేతలు ప్రతిష్టాపనకు వెళ్లడం ద్వారా గొప్ప మనసును చాటుకోలేక పోయారు. ఇకపోతే కొందరు మతాచార్యులు కూడా ఏవో కారణాలతో రాలేమని చెప్పడంతో ఒరిగిందేమీ లేదు. రామాలయంలో 22న రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తాను రావడం లేదని పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద చెప్పారు. భవిష్యత్‌లో అయోధ్య వెళ్లి రాముడిని సందర్శిస్తానని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ ఎంపి ఓవైసీ కూడా నోరు పారేసుకున్నారు. వందల ఏళ్లుగా ప్రార్థనలు చేస్తున్న ప్రాంతం మనది కాకుండా పోతోందని రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. అయోధ్య బాబర్ సంస్థానం కాదు. బాబరు ఈ దేశంపై దాడి చేసిన దుర్మార్గుడు అన్న విషయం ఓవైసీ గుర్తిస్తే మంచిది. ఇక్కడ రాజకీయాలు పక్కనపెట్టి అంతా అయోధ్య గురించే ఆలోచించాలి

అయితే అయోధ్య రథయాత్ర చేపట్టిన బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి ఆహ్వానం ఇస్తూనే అసలు కార్యక్రమానికి రావద్దని చెప్పినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అద్వానీ (96), మురళీమనోహర్ జోషి(90) లాంటిపెద్దవారు వచ్చి ఇబ్బందిపడతారని అందువల్లనే రావద్దని చెప్పామని అంటున్నారు. అలాంటప్పుడు వారిని ప్రత్యేకంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. ఇకపోతే రామాలయ ప్రతిష్టాపన గురించి కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలే తీవ్రంగా ఉన్నాయి. రాజకీయ పార్టీగా వారు వెళ్లాలి. ఇది అందరి కార్యక్రమని చెప్పాలి. మమతా బెనర్జీ కూడా వెళ్లనని ప్రకటించారు. ఈ క్రమంలో అందరూ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఇది మోడీ వ్యక్తిగత కార్యక్రమం ఎంతమాత్రం కాదు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి చూస్తున్నదనే విమర్శలను కాంగ్రెస్ చేయడం కూడా తగదు. వారుకూడా రాముడి పేరుతో ముందుకు సాగితే మంచి ఫలితాలు రవచ్చేమో..!

# ఆ కోడిపుంజు నాదే మహా ప్రభో

## వీడియో విడుదల చేసిన బాధితుడు

కరీంనగర్, జనవరి 12 (సమ సమాజం): గత కొన్ని రోజులుగా నడుస్తున్న కరీంనగర్ కోడి పుంజు కథ మలుపు తిరిగింది. అధికారులు కోడి పుంజును వేలం వేద్దామనుకునే సరికి ఆ పుంజు తనదే అని బాధితుడు ఓ వీడియో రిలీజ్ చేశాడు. ఆ కోడి తనదేనని కోడి పందాల కోసం పుంజును సాకుతున్నానని వీడియోలో తెలిపాడు. తనది తనకు ఇవ్వాలని అధికారులను కోరారు. నాలుగు రోజుల క్రితం ఓ ప్రయాణికుడు వరంగల్ నుంచి వేములవాడకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఎక్కి సంచిలో తను తెచ్చుకున్న కోడి పుంజును బస్సులో మరిచిపోయాడు. డ్రైవర్ బస్సులో సంచి ఉందనుకొని ఓపెన్ చేసి చూస్తే అందులో పుంజు ఉంది. వెంటనే అతను ఆ పుంజును తీసుకెళ్లి బస్టాండ్ లోని అధికారులకు అప్పజెపపాడు. ఆ కోడి మంచి దిట్టంగా ఉండటంతో సుమారు 6 కిలోలు ఉండోచ్చని అంచనా వేశారు. పందెం కోడి కావడంతో దాని గురించి ఎవరైనా బధితుడు వస్తే ఇద్దామనుకొని అధికారులు ఆ పుంజును నాలుగు రోజులు బస్టాండ్ లోని ఓ కంచెలో ఉంచారు. కానీ ఎవ్వరూ రాకపోవడంతో శుక్రవారం రోజు వేలం వేయాలని అధికారులు నిర్ణయించుకున్నారు. కరీంనగర్ -2 డిపో పరిధిలో వేలం నిర్వహించబడును అని అధికారులు ప్రకటన చేశారు. ఆసక్తి కలవారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన పందెం కోడి తనదేనని సిరిసిల్ల జిల్లా రుద్రంగికి చెందిన మహేష్ అనే వ్యక్తి ఓ వీడియో రిలీజ్ చేశాడు. తాను నెల్లూరు వాసినని వృత్తి రిత్యా సిరిసిల్లలో ఉంటున్నానని చెప్పాడు. సంక్రాంతికి ఊరికి తీసుకెళ్దామని కోడిని సాకానని తెలిపాడు. ఈనెల 9న కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తుండగా కోడిని సంచిలో పెట్టి మరిచిపోయానని చెప్పాడు. కోడి తనదేనంటూ ఆధారాలను ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. దీంతో కోడి పుంజు కథలో ట్విస్ట్ ఏర్పడ్డది. ఇప్పుడు అధికారులు ఆ కోడి పుంజును అతనికి ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# కింది నుంచి నరుక్కు వస్తోన్న కాంగ్రెస్

## బిఆర్ఎస్ నుంచి చేజారుతున్న మున్సిపాలిటీలు ● ప్రేక్షకపాత్రలో బిఆర్ఎస్ నేతలు



హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం): అధికారంలోకి వచ్చిన తరవాత కాంగ్రెస్ మెల్లగా నరుక్కుంటూ వస్తోంది. కిందినుంచి నరక్కుంటూ పెద్ద దెబ్బ వేసేలా చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇందుకు మున్సిపాలిటీల వ్యవహారమే నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో ఒక్కో మున్సిపాటిలీ బిఆర్ఎస్ నుంచి జారిపోతోంది. కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. ఈ పరిణామంలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేక పోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేకపోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది. అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది. రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగా మున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా అవిశ్వాసాలకు మద్దతునిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తూండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీస్‌లు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, నర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్నికోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుంటున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇ÷-లలెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆరెస్‌లో చేరి చైర్ పర్సన్ అయిన ఆర్తిక అప్పటి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో విబేధాలతో బీఆరెస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుడు నిరంజన్‌రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా తన మద్దతుదారులతో కలిసి అవిశ్వాసం నోటీస్ ఇచ్చారు. అవిశ్వాసం గండం గట్టెక్కేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాల్టీ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ పక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శుక్రవారం జరుగాల్సివున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది. భువనగిరిలో ఈ నెల 23న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది. ఇప్పటికే కొంతమంది చైర్మన్లు హైకోర్టు స్టేలతో అవిశ్వాస గండాలను తాత్కాలికంగా అధిగమించిన నేపథ్యంలో మిగతావారు కూడా స్టేల కోసం కోర్టులకు పరుగెత్తుతున్నారు.

# నేడు సమావేశం కానున్న విపక్ష కూటమి సభ్యులు

## నితీష్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించే అవకాశం



న్యూఢిల్లీ, జనవరి 12 (సమ సమాజం): లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా, బీజేపీకి వ్యతిరేకంగా ఏకమైన విపక్ష కూటమి భారతదేశం శనివారం జనవరి 13న ఉదయం 11:30 గంటలకు సమావేశం కానుంది. భారత కూటమి అగ్రనేతల ఈ ఆన్‌లైన్ సమావేశానికి బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధ్యక్షుడు నితీష్ కుమార్‌ను కన్వీనర్‌గా నియమించవచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాగే, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గేను భారత కూటమి అధ్యక్షుడిగా చేయవచ్చని తెలుస్తోంది. నితీష్ కుమార్‌ను కన్వీనర్‌గా చేసేందుకు విపక్ష కూటమిలో ఉన్న చాలా పార్టీలు అంగీకరించాయని, అయితే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ దాని గురించి ఏమీ చెప్పలేదని పార్టీ వర్గాలు తెలిపాయి. శనివారం జరగనున్న విపక్ష కూటమి భారత్ సమావేశం అత్యంత కీలకంగా మారింది. కూటమి సీట్ల పంపకం ఖరారు కావడమే ఇందుకు కారణం. కాంగ్రెస్ జాతీయ కూటమి కమిటీ ప్రతిరోజూ రాష్ట్రాల వారీగా సీట్ల పంపకంపై చర్చిస్తోంది. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే శివసేన, శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ), ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో సీట్ల పంపకానికి సంబంధించి కూటమి కమిటీ ఇప్పటి వరకు సమావేశాలు నిర్వహించింది. అయితే టీఎంసీతో ఇంకా ఎలాంటి చర్చలు జరగలేదు. 42 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కు 2 సీట్లను టీఎంసీ ఆఫర్ చేసిందని పార్టీ వర్గాలు తెలిపాయి. టీఎంసీ ఆఫర్‌ను తిరస్కరించిన కాంగ్రెస్.. చాలా తక్కువ సీట్లు కాబట్టి అందుకు సిద్ధంగా లేమని తెలిపింది. అయితే బెంగాల్‌లో కాంగ్రెస్‌కు 3 సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ఇందుకోసం అస్సాంలో రెండు సీట్లు, మేఘాలయలో ఒక సీటు ఇవ్వాల్సి ఉంటుందని టీఎంసీకి సంబంధించిన వర్గాలు శుక్రవారం తెలిపాయి. ప్రతిపక్ష కూటమి భారతదేశం నాలుగు సమావేశాలు ఇప్పటివరకు జరిగాయి. ఇందులో మొదటి సమావేశం జూన్ 23న బీహార్‌లోని పాట్నాలో జరిగింది. రెండో సమావేశం జూలై 17, 18 తేదీల్లో బెంగళూరులో జరిగింది. మూడో సమావేశం ముంబైలో 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరిగింది. ఇది కాకుండా నాలుగో సమావేశం డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగింది. విపక్ష కూటమి I.N.D.I.A నాలుగోవ సమావేశంలో, ప్రధాని అభ్యర్థి, సీట్ల భాగస్వామ్యం, ఉమ్మడి ర్యాలీతో సహా అనేక అంశాలు చర్చించారు. కాంగ్రెస్, టీఎంసి, జెడియు, శరద్ పవార్ ఎన్‌సిపి, వామపక్షాలతో సహా అనేక పార్టీలు కూటమిలో భాగంగా ఉన్న సంగతి తెలిసిందే.


# ధరణిలో దాదాపు రెండున్నర లక్షల అప్లికేషన్లు!!

## పరిష్కార మార్గాలపై రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫార్సులు




హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం): ధరణి సమస్యలను సెట్? చేయాలని రేవంత్ సర్కార్? నిర్ణయం తీసుకుంది. పెండిం?గ్ లో రెండున్నర లక్షలకుపైగా అప్లికేషన్లు ఉన్నాయని తేల్చింది. వాటి పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఫీల్డ్? విజిట్? చేసి ప్రాబ్లమ్స్? తెలుసుకోవాలని ఆలోచనలో ఉంది. సమస్యలపై ధరణి కమిటీ చర్చించింది. త్వరలో గవర్నమెంట్?కు పలు సిఫార్సులు చేయనుంది. అటవీ,వక్ఫ్?,దేవాదాయ,సర్కార్? భూములపైనా రిపోర్ట్? ఇవ్వనుంది. ఈ నెల 17న మరోసారి ధరణి కమిటీ సమావేశం కానుంది. ధరణి సమస్యలను పరిష్కరించిన తర్వాతే 'ది తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం-2020'ను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఇందుకోసం ఎలా ముందుకు వెళ్తే బాగుంటుందనే దానిపైనా నిపుణుల నుంచి వివరాలు తెప్పించుకుంది. టైటిల్? గ్యారంటీ ఇచ్చేలా సమగ్ర రెవెన్యూ చట్టంగా ప్రస్తుతం ఉన్న చట్టాన్ని మార్చాలని సర్కారు భావిస్తోంది. అయితే ఈ చట్ట సవరణ కంటే ముందు లక్షల సంఖ్యలో ధరణిలో పెండింగ్?లో ఉన్న అప్లికేషన్లను పరిష్కరించడంతోపాటు ఇప్పటికే ధరణిలో పలుమార్లు రిజెక్ట్? అయిన భూసమస్యల అప్లికేషన్లను ఎలా క్లియర్? చేయాలనే దానిపైనే ఫోకస్? పెట్టింది. గ్రామం, మండలాల వారీగా ఎక్కడ .. ఏ రైతు.. ఏ సమస్య పై ధరణిలో అప్లై చేసుకున్నారో తెలుసుకుని, మండలాల వారీగా సమస్యలకు పరిష్కారం చూపాలని భావిస్తోంది. ధరణి వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎలాంటి వివాదాలు లేకుండా భూమాత పోర్టలను తీసుకువస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్? హామీ ఇచ్చింది. అందుకు తగ్గట్టుగానే ముందుకు సాగుతోంది. ధరణి సమస్యలు, ధరణి పోర్టల్? రీ కన్ స్ట్రక్షన్ పై ?సీసీఎల్?ఏ నవీన్? మిట్టల్ కన్వీన?ర్ గా సీఎంఆర్వో పీడీ లచ్చిరెడ్డి, భూమి సునీల్, కోదండరెడ్డి, మధుసూదన్?, రేమండ్? పీటర్‌తో ఏర్పాటైన కమిటీ గురువారం సెక్రటేరియెట్?లో సమావేశమైంది. సమస్యల పరిష్కారానికి ఏం చేయాలనే దానిపై చర్చించింది. ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ధరణిలో దాదాపు రెండున్నర లక్షల అప్లికేషన్లు ప్రాసెస్? లో ఉన్నాయి. ముందుగా వీటన్నింటికి పరిష్కారం ఎట్లా చూపించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ సిఫార్సులు చేయనుంది. ధరణి పోర్టల్?లో ఎప్పటికప్పుడు మార్పులు చేసి అప్లికేషన్లకు అప్రూవల్? ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై కమిటీ చర్చించింది. ఎంతకీ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై కూడా త్వరలోనే కమిటీ పలు సూచనలు చేయనుంది. కోర్టు కేసులకు ఎలాంటి సమస్యలు వెళ్తున్నాయనే దానిపైనా కమిటీ సమావేశంలో చర్చించారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి? ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా రిపోర్ట్? తెప్పించుకొని ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. ధరణి వచ్చిన తర్వాత అటు ఇటు అయిన ప్రభుత్వ భూములు, అసైన్డ్? , భూదాన్?, అటవీ, వక్ఫ్?,దేవదాయ భూములపై కమిటీ దృష్టి సారించనుంది. అలా ఎన్ని భూములు పట్టాలుగా మారాయి? ఎవరెవరికి దేని ప్రకారం చేశారనే దాన్ని కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్ట్? ఇవ్వనుంది. అదే సమయంలో పట్టా భూములుగా ఉండాల్సిన రైతుల భూములు ఏవి తప్పుగా నమోదయ్యాయి ? నిషేధిత జాబితాలో ఏమున్నాయో వాటిపైనా దృష్టి పెట్టనుంది. ఫలితంగా పేద రైతులకు ఇబ్బందులు లేకుండా ధరణిలో సవరణలు చేపట్టనున్నారు. ఇక రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం.. అమ్మడానికి వీల్లేని భూములను 22(ఏ) కింద నిషేధిత జాబితాలో పెట్టగా, అందులో పెట్టిన భూములు చాలా చోట్ల మాయమయ్యాయని, వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని ప్రభుత్వం గుర్తించింది. ఇంకోవైపు కొత్తగా ఏర్పాటైన ధరణి కమిటీ ముందున్న ప్రధాన సమస్యల్లోనిషేధిత జాబితా భూములే కీలకంగా మారాయి. ధరణి రికార్డుల ప్రకారం నిషేధిత జాబితాలో చేరిన రైతుల పట్టా భూములను తిరిగి వారి పేరిట రికార్డు చేయడమే పెద్ద సవాల్‌గా మారనుంది. ధరణిలో పుట్టెడు సమస్యలు ఉన్నాయని ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వ్యవస్థతో లక్షల మంది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యవస్థనే అప్పటి ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందని మండిపడ్డారు. అసైన్డ్?, ప్రభుత్వ, వక్ఫ్? భూములు ఎలా ఉన్నాయి? వాటి స్టేటస్? ఏమిటనేది కూడా చూస్తామన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన దాని ప్రకారం ధరణిలో సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అన్నీ సవరించేలా మార్పులు చేస్తమన్నారు.భూములన్నీ డిజిటలైజ్? చేయాలని.. టైటిల్? గ్యారంటీ ఉండాలనేది 2003లోనే కాంగ్రెస్? పార్టీ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ధరణితో రాష్ట్ర రైతాంగం పెద్ద ఎత్తున ఇబ్బంది పడుతుందని భూమి సునీల్? అన్నారు. ఏ విధంగా కమిటీ రిపోర్ట్? ఇవ్వాలనే దానిపై చర్చించినట్లు చెప్పారు. ఈ నెల 17న మరోసారి కమిటీ సమావేశమవుతుందని, ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా నివేదికలు ఇస్తామని ఆయన చెప్పారు. ధరణిలోని భూములతో ముడిపడిన ఏ సమస్యనూ పరిష్కరించే అధికారం తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, భూపరిపాలన ప్రధాన కమిషనర్‌కు లేకుండా గత ప్రభుత్వం చేసింది. 'తెలంగాణ భూమి హక్కులు పట్టాదారు పాస్‌పుస్తకం చట్టం-2020'ను అప్పట్లో తీసుకొచ్చారు. దీంతో రికార్డులతో ముడిపడిన ఏ సమస్యనైనా న్యాయస్థానంలో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇలా కోర్టుల్లో ధరణి విషయంలో ఏకంగా రెండు లక్షలకు పైగా కేసులు పడ్డాయి. దీంతో కోర్టుకు వెళ్లకుండా.. నెలలు, ఏండ్ల తరబడి సమస్యను జటిలం చేయకుండా అప్పీల్స్‌కు అవకాశం ఇచ్చేలా మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# తగ్గిన కరోనా కేసుల సంఖ్య



న్యూఢిల్లీ, జనవరి 12 (సమ సమాజం): దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 609 కేసులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 3వేల 368 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక గురువారం ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో కరోనా మరణాల సంఖ్య 5,33,412కి చేరింది. ప్రస్తుతం దేశంలో 0.01 శాతం మాత్రమే యాక్టివ్ కేసులు రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## దుండగుల దాడిలో ఒకరు మృతి

నిర్మల్, జనవరి 12 (సమ సమాజం): నిర్మల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరిపై గుర్తు తెలియని దుండగులు గొడ్డలితో దాడి చేశారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. ఈ విషాకదర సంఘటన నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ జంగల్ హనుమాన్ వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ దాడిలో బుచ్చన్న(55) అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దాడి అనంతరం దుండగులు పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మేడిగడ్డ అక్రమాలపై ప్రభుత్వం సీరియస్

## తనిఖీల్లో పలు రికార్డులు స్వాధీనం

హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం): మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ జలసౌధ, మేడిగడ్డతో పాటు పలు చోట్ల ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రైడ్స్ జరిగాయి. భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో నిర్వహించిన తనిఖీల్లో అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజీతోపాటు కన్నెపల్లి పంప్‌హౌస్‌లో రెండు టీఎంసీలు, మూడో టీఎంసీకి చెందిన పనులు, పంప్‌హౌస్‌ల ÷ళ్లు, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంప్ హౌస్‌లకు చెందిన ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 7 లింక్‌లలో లింక్1 లోని నాలుగు ప్యాకేజీలుగా చేపట్టిన పనులకు సంబంధించిన కీలక ÷ళ్లపై అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రాజెక్టు అంచనా వ్యయాలు, సవరించిన అంచనాలు సహా సంబంధిత ÷ళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభమైన 2016 నుంచి పూర్తయ్యే నాటికి గల రికార్డులు, పత్రాలు, ÷ళ్లను, జీవో కాపీలను అధికారులు సీజ్ చేశారు. ఏఈ నుంచి సీఈ, ఈఎన్సీల స్థాయి వరకూ ఎంతమంది అధికారులు పని చేశారు? ఎవరైనా సస్పెన్షన్‌కు గురయ్యారా ఏసీబీకి పట్టుబడ్డారా? వారి ఆర్థిక వ్యవహార శైలికి సంబంధించిన డేటా కూడా సేకరిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలపై జ్యుడీషియల్ విచారణ కోసం సిట్టింగ్ జడ్జిని నియమించాలని తెలంగాణ హైకోర్టును రాష్ట్ర ప్రభుత్వం కోరింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధేకు లేఖ రాశామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆధారాలు తారుమారు చేస్తారనే ఉద్దేశంతో విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు ఉత్తమ్ వెల్లడించారు.

# పల్లెకు పయనమైన ప్రజలు



(మొదటి పేజీ తరువాయి) టోల్ బూత్స్ ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ కొంత మేర తగ్గింది. మొత్తం 18 టోల్ బూత్స్ ఉండగా విజయవాడ మార్గంలోనే 10 బూత్స్ తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రధాన టోల్ ఎ÷-లాజాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అటు, ప్రధాన బస్టాండ్లలోనూ రద్దీ నెలకొంది. ఎ÷-లాట్ ఫామ్స్ కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు తరలివస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రతి 20 కి.మీ ఓ క్రేన్, 30 కి.మీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా వాట్సాప్ నెంబర్ 8712662111ను సంప్రదించాలని భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాహనదారులకు ఏ సమస్య ఉన్నా 1033ను సంప్రదించాలని పేర్కొన్నారు. అటు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. తెలంగాణ నుంచి 4.484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీఎస్ఆర్టీసీ సైతం హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,725 బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తరువాత 1,500 బస్ సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. వీటికి అదనంగా మరో 1000 బస్సులను నడపనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూవిలు, అనంతపురం, తిరుపతి, నెల్లూవిరు, ఒంగోలు, చీరాల, విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు చెప్పారు. అలాగే బెంగళూరు, చెన్నైల నుంచి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సువిలు నడిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితోపాటు విజయవాడ నుంచి కర్నూలు, అనంతపురం, తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

# దేశానికి ఆదర్శంగా యువత నిలవాలి

### స్వామి వివేకానంద స్ఫూర్తితో సాగాలి ♦ ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలు చేరాలి ♦ యువజనోత్సవాల్లో మంత్రి రోజా పిలుపు



విజయవాడ, జనవరి 12 (సమ సమాజం): నేటి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని, యూత్ ఐకాన్ లుగా తయారవ్వాలని, స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కే. రోజా పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. యువజన వేడుకలకు ముఖ్య అతిధిగా హజరైన మంత్రి రోజా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని నేటి యువత అన్ని రంగాల్లో తమ ప్రాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద ప్రసంగాలను ఆదర్శంగా తీసుకుని యువత ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కడివెడు కబుర్ల కన్నా గరిటెడు ఆచరణ మేలు అని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు యువత శక్తిపై అపార నమ్మకాన్ని ఉంచి వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి ఆర్.కె. రోజా తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం చేశారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి అనుగుణంగా యువత నడిస్తే వారికి తిరుగుండదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కే. రోజా పేర్కొన్నారు. హిందూ యోగిగా స్వామి వివేకానంద మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటి చెప్పిన తొలి వ్యక్తి అని కొనియాడారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ లు నేడు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయని వివరించారు. అందుకనే 120 సంవత్సరాల తరువాత కూడా స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఇప్పటికీ చెప్పుకుంటు న్నామన్నారు. స్వామి వివేకానంద మన దేశంలో జన్మించటం మనం చేసుకున్న అదృష్టమని మంత్రి ఆర్. కె. రోజా పేర్కొన్నారు. నేటి యువత మందలో ఒకరిగా కాదు వందలో ఒకరిగా నిలవటానికి వారి వారి రంగాల్లో విశేష కృషి చేయాలని కోరారు. స్వామి వివేకానంద సముద్ర కెరటం నాకు ఆదర్శమన్నారని, అంటే ప్రయత్నం చేసి ఓడిపోవచ్చు కాని ప్రయత్నం చేయటంలోనే ఓడిపోకూడదని, యువత తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయం తథ్యమని మంత్రి ఆర్. కె. రోజా అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ ఏడాది థీమ్ యూత్ ఫర్ డిజిటల్ ఇండియా గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో ప్రథమంగా నిలిచిన విజేలందరినీ, ఈ ఏడాది నాసిక్ లో నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనటానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్ లో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి మన రాష్ట్రానికి మరిన్నీ బహుమతులు తీసుకురావాలని మంత్రి ఆర్.కె. రోజా కోరారు. రండి-మెల్కోండి-లక్ష్యాన్ని చేరుకోండి అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. యువతకు మార్గనిర్ధేశకులు స్వామి వివేకానంద అని అన్నారు. యువత అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం దేశంలోనే మన ముందు వరుసలో ఉండటం గర్వకారణమని, అందుకు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. ఆడుదాం ఆంధ్రాకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత మానసిక వికాసం, శారీరక ధారుడ్యం పెంచుకోవాలని ఎమ్మెల్యే విష్ణు కోరారు. యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న స్వామి వివేకానంద జీవితానికి సంబంధించిన నాలుగు చిన్న కథలను విద్యార్థులకు వివరించి అందులోనుంచి సమయస్ఫూర్తి, శారీరక బలం, మానసిక బలం, ధైర్యం ప్రాముఖ్యతను యువతకు వివరించారు. ఈ నాలుగు జీవితంలో భాగం చేసుకోవాలని అప్పుడే యువత తమ లక్ష్యాన్ని మరింత త్వరగా చేరుకుంటారన్నారు. స్వామి వివేకానంద దేశ భవిష్యత్ గురించి కూడా చెప్పారని రాబోయే తరాలు మన సంస్కృతికి, సాంప్రదాయలకు పెద్దపీట వేస్తారని అన్నారని గుర్తుచేశారు. రామకృష్ణ మిషన్ స్వామిజీ తాతా మహారాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప దేశభక్తుడని, ఆయన రచనలు యువతకు ఆదర్శమని అన్నారు. స్వామి వివేకానంద యువతకు దిక్సూచి అని కొనియాడారు. భారతదేశం గొప్పతనాన్ని తెలుచుకోవాలంటే వివేకానందుడి జీవితాన్ని చదివితే తెలుస్తుందన్నారు. సనాతన ధర్మం గొప్ప తనాన్ని నేటి యువత గుర్తించాలన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అతిధులు ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. అలాగే యువజన శాఖ ఆధ్వర్యంలో అధికారులు మంత్రి రోజాను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది మన రాష్ట్రం సాధించిన లా÷-జగ్గ÷స్ట్ యూత్ ఐకాన్ ఫెస్టివల్ అవార్డును మంత్రి రోజా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకు అందచేశారు. వేదికపై చెస్ మాస్టర్ ఎం. లలిత్ బాబును మంత్రి రోజా శాలువా, పూలామాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కె. శారదాదేవి, డిప్యూటీ మేయర్ ఎ. శైలజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్. ఆసీఫ్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.ా

# మిషన్ భగీరథ చెల్లింపులు చేయాలి

### తాగునీటి స మస్యరాకుండా చూడాలి

### మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన



నల్గొండ, జనవరి 12 (సమ సమాజం): వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయం కార్యాలయంలో మీడియా చిట్ చాట్‌లో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొర తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ లో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పీకి నీరు రావడంలేదని చెప్పారు . ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్గొండ లేదా భువనగిరి ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం అసమంజ సంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలి పై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలు సరికావన్నారు. రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

# కెటీఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావడం లేదు

(మొదటి పేజీ తరువాయి) ఎగతాళి చేసేలా, తీర్పును తప్పు పట్టేలా కెటిఆర్ వ్యవహార శైలి ఉందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద స్కాం అని, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అని, కేవలం కమిషన్‌ల కోసం రీ డిజైన్ చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను మళ్ళించిందన్నారు. నిధుల దారి మళ్ళింపును చర్చకు రాకుండా చేసేందుకు దళితబందును తెరపైకి తెచ్చారన్నారు. గిరిజనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిండా



ముంచిందని, అందుకే వాళ్ళు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ బంధుల పేరుతో ఎన్నికల ముందు హడావిడి చేసారన్నారు. బీఆర్ఎస్ పరోక్ష మిత్ర పక్షంగా భావిస్తున్న బీజేపీ పక్కలో బల్లంలా కాచుకుని ఉందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రావన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చడం కాదని.. అధి నాయకుడిని మార్చాలని ప్రజలు డిసైడ్ అయ్యారని.. మార్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అత్యతం పొడవైన సముద్ర సేతు



(మొదటి పేజీ తరువాయి) విమానాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీ ఉంటుంది. పుణెళి, గోవా, దక్షిమ భారతదేశానికి కూడా తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింగ్ ద్వారా నాలుగు చక్రాల వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే వీలుంది. మోటార్ బైక్‌లు, ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు ఈ బ్రిడ్జిపై అనుమతించరు. ప్రాజెక్టు కారణంగా ఆవాసం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందిస్తోంది రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు నుంచి 16వ తేదీ వరకూ ఏటా జాతీయ యువజన ఉత్సవాలను దేశమంతటా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహారాష్ట్ర ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈరోజు భారతదేశంలోని యువశక్తిని చాటే రోజని, బానిసత్యం రోజుల్లో దేశానికి కొత్త శక్తిని నింపిన స్వామి వివేకానందకు అంకితమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశంలో నారీశక్తిని చాటిన రాజమాత జిజాబాయ్ జయంతి కూడా ఇదేరోజని చెప్పారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా నాసిక్‌లో రోడ్‌షో నిర్వహించారు. నగంరోలని శ్రీ కాలారామ్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ




(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం): తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలిందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

# కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి) రద్దు చేస్తున్నట్లు తెలిసిందని, కొత్త విద్యుత్ పాలసీ తెస్తామని కాంగ్రెస్ అంటోందని, కొత్త పాలసీ అంటే పాత కాంగ్రెస్ కరెంటు తెస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతులకు ఇచ్చిన 24 గంటల కరెంట్‌పై అబద్దాలు చెబుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, గజ్వేల్ డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేశారని విమర్శించారు. మనం చేసిన అభివృద్ధిని కక్షతో అడ్డుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని, నెరవేర్చకపోతే ప్రజలు ఊరుకుంటరా? అని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలంటే రాజకీయం, బీఆర్ఎస్‌కు ప్రజలంటే బాధ్యత అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, ఓడినంత మాత్రన ప్రజలను వదిలేయమని.. వారి పక్షాన పోరాడతామని, బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లని అన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని హరీష్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చింది కాబట్టే ఆసరా పెన్షన్ వచ్చింది, రైతుబంధు, రైతు బీమా వచ్చింది. కళ్యాణ లక్ష్మి వచ్చింది, దివ్యాంగుల పెన్షన్ వచ్చింది, కేసీఆర్ కిట్ వచ్చింది. ఇవన్నీ తెచ్చింది మన కేసీఆర్ అని గుర్తు చేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లు. బట్ట కాల్చి బీఆర్ఎస్ మీద వేస్తామంటే ప్రజలు ఊరుకోరన్నారు. ఎన్నికల హామీల అమలు కోసం ప్రజల పక్షాన అసెంబ్లీలో గట్టిగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ హేమలత, అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై పోరాటం



(మొదటి పేజీ తరువాయి) సమీక్ష సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్నజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిగతా 6 నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.'ఎన్నికల్లో ఎదురు దెబ్బలు, గెలుపులు సహజం. ఈరోజు మనం ఓడిపోయాము అని నిరాశ చెందాల్సిన అవసరం లేదు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని కరపత్రంలా మాట్లాడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయించారు. మునుగోడు నియోజకవర్గంలో ఎ÷-లోరైడ్ సమస్య తీర్చింది నిజం కాదా!. ఇంటింటికీ మంచి నీళ్ళు ఇచ్చింది నిజం కాదా!.. పదేండ్లల్లో చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే, కళ్ళు లేని కబోదిలా కాంగ్రెస్ పార్టీ వ్యహరిస్తుంది. ఇప్పుడే ట్రైలర్ స్టార్ట్ అయింది, కేసీఆర్ ప్రజాశే్త్రంలోకి రాగానే అసలు సినిమా స్టార్ట్ అవుతుందని' కేటీఆర్ అన్నారు.

## అయోధ్యకు అనుకూలమా ..వ్యతిరేకమా?

### కాంగ్రెస్‌పై బండి సంజయ్ విమర్శలు



కరీంనగర్,జనవరి 12 (సమ సమాజం) అయోధ్య రాముడి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం సిగ్గు చేటని, రామ మందిర నిర్మాణానికి వ్యతిరేకమా అనుకూలమాకాంగ్రెస్ చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ లో సీఐటీడీ (సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్) విస్తరణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామ మందిరం స్థానంలో బాబ్రీ మసీదును నిర్మిస్తే కాంగ్రెస్ లీడర్లు వెళ్లేవారేమో. ఒక వర్గం ఓట్ల కోసమే కాంగ్రెస్ పాకులాడుతోంది. ఒవైసీకి కోపం వస్తుందనే భయంతోనే కాంగ్రెస్ బహిష్కరించింది. శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించినప్పుడే కాంగ్రెస్ వైఖరి అర్థమైంది. బొటాబొటి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సర్కార్‌ను కాపాడుకునేందుకు ఒవైసీతో అంటకాగుతున్నరు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ది చెప్పడం ఖాయం' అని సంజయ్?అన్నారు.

# కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

### ఆర్మీ వాహనంపై దాడి



శ్రీనగర్,జనవరి 12 (సమ సమాజం) సరిహద్దులో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. జమ్ము కశ్మీర్ పూంచ్‌లో శు క్రవారం సాయంత్రం ఆర్మీ వాహనాలపై టెర్రరిస్టులు దాడి చేశారు. అప్రమత్తమైన సైనికులు వారిపై ఎదురుకాల్పులు చేశారు. అయితే పరస్పర దాడుల్లో జరిగిన ప్రాణ నష్టంపై సమాచారం ఇంకా తెలియరాలేదు. రాజౌరీస్ లో ఇటీవలే జరిగిన ఉగ్ర దాడిలో నలుగురు సైనికులు మరణించగా తాజా ఘటన రెండోది. పూంచ్ లోని ఖనేతర్ జిల్లా కేంద్రానికి 40 కి.మీ.ల దూరంలో ఘటన చోటుచేసుకుంది. అయితే 5 మంది ఈ దాడుల్లో గాయపడ్డారని సరిహద్దు భద్రతాదళ అధికారి ఒకరు తెలిపారు. పిర్ పంజాల్ ప్రాంతంలో గడిచిన రెండేళ్లలో 35 మందికిపైగా సైనికులు మరణించారు. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే మాట్లాడుతూ.. రాజౌరి, పూంచ్ ప్రాంతాల్లో ఉగ్రవాదులకు పాకిస్థాన్ సాయం చేస్తోందన్నారు. 2003కు ముందే ఈ ప్రాంతాల్లో ఉగ్రవాదాన్ని నిర్మూలించామని.. పాక్ సపోర్ట్ తో వారు మళ్లీ రెచ్చిపోతున్నారని అన్నారు. అయితే కాల్పులు ఇంకా ఆగలేదని సైన్యం పోరాడుతోందని వెల్లడించారు.

# ముగ్గురు ఆప్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నికల



న్యూఢిల్లీ,జనవరి 12 (సమ సమాజం) ఆమ్ ఆద్మీ పార్టీ సభ్యులు సంజయ్ సింగ్, స్వాతి మలివాల్, ఎన్‌డీ గుప్తా ఏకగ్రీవంగా రాజ్యసభ కు ఎన్నికయ్యారు. వీరికి గెలుపు పత్రాలను రిటర్నింగ్ అధికారి అందజేశారు. సంజయ్ సింగ్, ఎన్‌డీ గుప్తా, సుశీల్ గుప్తాల రాజ్యసభ పదవీకాలం జనవరి 27తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సింగ్, గుప్తాలను రెండోసారి రాజ్యసభకు పార్టీ నామినేట్ చేసింది. సుశీల్ గుప్తా స్థానంలో డీసీడబ్ల్యూ మాజీ చీఫ్ స్వాతి మలివాల్‌ను 'ఆప్' నామినేట్ చేసింది. ఆప్ నామినేట్ చేసిన ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఆ ముగ్గురు మినహా ఎవరూ నామినేషన్లు దాఖలు చేయలేదనీ రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ల గడువు జనవరి 9వ తేదీతో, నామినేషన్ల పరిశీలన జనవరి 10వ తేదీతో ముగిసింది. అభ్యర్థుల నామినేషన్ గడువు జనవరి 12వ తేదీతో ముగిసింది.

# ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలిచాలి

### గ్రామాల వారీగా ప్రజలకు తెలియచేయాలి

### సకాలంలో వైద్యం, మందులు అందేలా చేయాలి

### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలు



అమరావతి,జనవరి 12 (సమ సమాజం) ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలనేదానిపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి అవసరమైన వారికి క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలని సీఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి, మంత్రి విడదల రజని, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2పై చర్చించారు. ముందు జాగ్రత్త అనేది చాలా ముఖ్యమని, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి.. ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్డేట్ చేయాలన్న సీఎం.. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులను ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదని.. సమీక్షలో మరోసారి సీఎం స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించు కోవాలన్న అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెగా ఆరోగ్యశ్రీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ స్టేటస్‌ను అధికారులు వివరించారు. నిర్ణీత టార్గెట్‌లోగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ స్టేటస్ వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు అందుతున్నాయి. ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు ఈ సమాచారం తెలియని వారు ఉండకూడదని సిఎం అన్నారు. నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎలా వెళ్లాలన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు. అవేర్‌నెస్ అనేది పెంచాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి అనేది బాగా అవేర్‌నెస్ పెరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అమలు, పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. ప్రివెంటివ్ కేర్ అనేది ముఖ్యం, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి క్యాంపుల ద్వారా అవసరమైన వారికి వైద్యసేవలు అందాలని జగన్ అన్నారు. గ్రామాన్ని జల్లెడ పట్టాలి, ప్రతి ఆరునెలలకోసారి ఇది జరగాలన్నారు. ఏ గ్రామంలో ఎంతమందికి బీపీ, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్యసేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలన్నారు. ప్రతి 6 నెలలకోసారి మీ రికార్డులు అప్డేట్ చేయాలన్నారు. గ్రామంలో 100 శాతం జరగాలి, ఎక్కడైనా ఆరోగ్యశ్రీ కార్డు మిస్ అయినా వారికి కూడా వైద్యం అందాలని అన్నారు. ప్రైమరీ ఇన్వెస్టిగేషన్ లో ఐడెంటిg÷ చేసిన వారికి రీకన్ఫర్మేషన్ టెస్ట్‌లు చేయండని అన్నారు. ప్రతి సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డ్రైవ్ చేయాలన్నారు. పబ్లిక్ అవేర్‌నెస్‌పై మరింత ఫోకస్ పెట్టాలన్నారు. నూతన మెడికల్ కాలేజీలకు సంబంధించిన స్టేటస్‌ను అధికారులు వివరించారు. వాటికి అవసరమైన ఎక్విప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. జిల్లాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 స్టేటస్ వివరించిన అధికారులు, మొత్తం 1338 క్యాంప్‌లు నిర్వహించగా, క్యాంప్‌లలో స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి నిర్వహించినట్లు, 4,27,910 మంది ఓపీ ద్వారా వైద్యసేవలు పొందారని అన్నారు. విశాఖలో మెంటల్ కేర్ ఆసుపత్రి, విజయవాడ, తిరుపతిలో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్, తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజ్‌లో పీజీ మెన్స్ హాస్టల్, అనంతపురం జీజీహెచ్‌లో బర్న్ వార్డ్, కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్, జీఎంసీ కర్నూలులో ఎగ్జామినేషన్ హాల్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు వివరించారు.

# కాలారామ్ ఆలయంలో చీపురు పట్టిన ప్రధాని

### ఆలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు



నాసిక్,జనవరి 12 (సమ సమాజం) దేశ ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం నాసిక్‌లోని ప్రసిద్ధ ప్రాచీన కాలారాం ఆలయంలో మాప్ పట్టి పరిసరాల పరిశుభ్రతకు దిగారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం ఆయన ముందుగా స్థానిక కాలారాం ఆలయంలో పూజలు నిర్వహించారు. సంత్ ఏక్‌నాథ్ విరచిత భావార్థ రామాయణం ప్రవచనాలను ఆలకించారు. భక్తులతో కలిసి చరణాలను పఠిస్తూ చిరుతల వాయిద్యానికి దిగారు. తరువాత ఆవరణలో జరిగిన స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఇక్కడ శ్రమదానం, రామాయణ పారాయణంలో పాల్గొన్నారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆవరణలో ఊడ్చి, తరువాత శుభ్రం చేశారు. అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ట నేపథ్యంలో పౌరులంతా విధిగా ఆలయాల పరిశుభ్రత పనులలో పాల్గొనాల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇక్కడి కాలారాం ఆలయానికి విశిష్ట చరిత్ర ఉంది. గతంలో మొఘలులు విధ్వంసంలో కూలిన ఆలయాన్ని 1700 సంవత్సరంలో పున : నిర్మించారు. ఇక్కడి రాముడు కేవలం నిమిషంన్నరలో 14000 మంది రాక్షసులను సంహరించారనే కథ ఉంది. దానవుల అంతానికి పాల్పడిన ఈ రాముడికి తరువాత కాళారాముడు అనే పేరు వచ్చిందని చెపుతారు. నాసిక్‌కు రాముడికి అపూర్వ అనుబంధం ఉందని, శ్రీరాముడు ఎక్కువ కాలం ఇక్కడి పంచవటిలోనే గడిపారని వివరించారు దేశంలోని ప్రతి ఆలయం పరిశుభ్రంగా ఉండాలి. ఇందులో తాను కూడా ఓ పాత్ర వహించడం తనకు ఆనందం కల్గించిందని మోడీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. దేశంలో కుటుంబ రాజకీయాలను నిర్మూలించాలని పిలుపునిచ్చారు. నాసిక్ లో భారీ రోడ్ షో నిర్వహించిన ప్రధాని.. అక్కడి ప్రజలకు ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఇవాళ నాసిక్ రావడం సంతోషంగా ఉంది. పంచవటి ప్రాంతంలో సీతారాములు గడిపారనే నమ్మకం ఉంది. రాముడు చాలాకాలం పాటు పంచవటిలో ఉన్నారు. అని మోదీ అన్నారు. అనంతరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తపోవన్ గ్రౌండ్‌లో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను మోదీ ప్రారంభించారు. ఈ నెల 22న అయోధ్య ప్రాణప్రతిష్ట సందర్భంగా అన్ని ఆలయాల్లో క్లీన్ నెస్ డ్రైవ్ ప్రారంభించాలని కోరారు.

# యువతి మృతి కేసు కీలక మలుపు

### డిప్రెషన్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తింపు ❑ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై సస్పెన్షన్

రంగారెడ్డి,జనవరి 12 (సమ సమాజం) మొయినాబాద్‌లో యువతి మృతి కేసు కీలక మలుపు తిరిగింది. బాకరం గ్రామ పరిధిలో సోమవారం మంటల్లో కాలిపోయిన యువతి మృతదేహం ఘటన హత్య కాదు.. ఆత్మహత్యగా పోలీసుల దర్యాప్తులో తేలింది. మృతి చెందిన యువతిని మల్లేపల్లికి చెందిన తైసీల్‌గా (22) గుర్తించారు. డిప్రెషన్, స్నేహితురాలితో ఎడబాటు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడైంది. జనవరి 8వ తేదీని ఇంటి నుంచి ఆటోలో సంఘటన స్థలానికి వచ్చి మధ్యాహ్నం 2 గంటల సమయంలో తానంత తానుగా పెట్రోల్ లేదా డీజిల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతురాలు చదువు పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉంది. గతంలో రెండు మూడు సార్లు ఇలాగే ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంట్లో గొడవపడి ఒకటి రెండు రోజుల్లో తిరిగి వచ్చేదని.. అందుకే ఈసారి కూడా అలాగే వస్తుందని భావించి పోలీస్ స్టేషన్‌లో ఆలస్యంగా ఫిర్యాదు చేసినట్లు తలిదండ్రులు పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఘటన సంబంధించి పూర్తి సమాచారాన్ని పోలీసులు సేకరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో పోలీసుల విచారణలో పలు కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఘటన జరిగిన తరువాత సీసీ కెమెరాల పరిశీలించిన పోలీసులకు.. ఒక ఆటో అక్కడి పరిసరాలలో అనుమానాస్పదంగా తిరగడం కనిపించింది. దీంతో పోలీసులు ఆటో నడిపిన వ్యక్తిని గుర్తించి విచారించారు. వెయ్యి రూపాయలు ఇచ్చి డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ దగ్గర దింపమని యువతి కోరిందని.. తాను అలాగే అక్కడ దించేసి వెళ్లినట్లు ఆటో డ్రైవర్ పోలీసులతో చెప్పాడు. తరువాత ఎం జరిగిందో తెలియదని అన్నాడు. అయితే యువతి ఆత్మహత్యకు ఒక రోజు ముందే 5 లీటర్ల పెట్రోల్ తీసుకొని ఫ్రెండ్ ఇంట్లో పెట్టినట్లు తెలిసింది. ఘటన జరిగిన రోజు ఉదయం తన వెంట తెచ్చుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు.. మొయినాబాద్‌తోపాటు చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులతో కలిసి లో బృందాలుగా విడిపోయి ఈ కేసును ఛేదించాయి. కేసులో హబీబ్ నగర్‌లో పోలీసుల నిర్లక్ష్యంపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 8న తైసీల్ కనిపించకుండా పోగా.. పదో తేదీనా యువతి సోదరుడు హబీబ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదు. దీంతో హైదరాబాద్ సీపీ స్వయంగా హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను పరిశీలించారు. కేసుపై విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. హబీబ్ నగర్ పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ చేస్తామన్నారు. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తామని చెప్పారు. మొయినాబాద్ యువతి మృతి ఘటనపై సౌత్ జోన్ డీసీపీ సాయి చైతన్య సీరియస్ అయ్యారు. ఘటనలో మిస్సింగ్ కేసు నమోదు చేయడంలో నిర్లక్ష్యం వహించిన హబీబ్ నగర్ ఎస్సై శివను సస్పెండ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు మెమో జారీ చేసినట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌పై హిందుత్వ వ్యతిరేక ముద్ర

### బిజెపి తీరుపై మండిపడ్డ మల్లు రవి ● కెటిఆర్ తప్పులను దాచే యత్నం

హైదరాబాద్, జనవరి 12 (సమ సమాజం): కాంగ్రెస్ పార్టీపై హిందుత్వ వ్యతిరేక ముద్రవేయాలని చూస్తున్నారని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. అయోధ్య విషయంలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ఆయన సమర్థించారు. కాంగ్రెస్ డీఎన్ఏ లోనే హిందుత్వం ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ గాంధీ హయాంలోనే అయోధ్యలో రామాలయానికి ఫౌండేషన్ వేశారని తెలిపారు. కొందరు కోర్టులో కేసు వేయడంతో నిర్మాణం ఆగిందన్నారు. దేశంలో హిందువుల సంఖ్య ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెబుతున్నారని, అయితే ఆనాడు హిందువుల కోసమే కాంగ్రెస్ నేతలు స్వాతంత్ర పోరాటం చేశారని ఆయన చెప్పారు. మతం పేరుతో కిషన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. సెక్యులరిజం అంటే అన్ని మతాలను ప్రేమించాలని, ఒకే మతాన్ని కాదని ఆయన హితవు పలికారు. బీజేపీ వాళ్లే రామలయాన్ని రాసినట్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తలంబ్రాల పంపిణీ పేరుతో రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ యాత్రపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మాటలను ఆయన ఖండించారు. రాహుల్ చేపట్టే న్యాయ్ యాత్రపై కామెంట్స్ సహించబోమన్నారు. రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం రాహుల్ యాత్ర చేస్తున్నారని తెలిపారు. చేసిన అభివృద్ధిపై ప్రచారం చేసుకోక పోవడంతోనే ఓడిపోయామని కేటీఆర్అనడం సిగ్గుచేటన్నారు.

Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at Panidhar PUBLICATIONS. Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in